

## గౌరిశెట్టికి 'వైశ్య రత్న' బిరుదు ప్రదానం

**విశ్వంభర, హైదరాబాద్ :** వాసవి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సోమవారం ఖైరతాబాద్ లోని వాసవి సేవా కేంద్రం లో వాసవి సేవా కేంద్రం అధ్యక్షుడు గౌరీశెట్టి చంద్రయ్యకి 'వైశ్యరత్న' బిరుదు ప్రధాన చేయడం జరిగింది . ఈ బిరుదును ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు, వాసవి ఆర్ట్ థియేటర్ అధ్యక్షుడు, డాక్టర్ నీలా శ్రీధర్ అందజేశారు. కార్యక్రమంలో వాసవి సేవా కేంద్రం పూర్వాధ్యక్షుడు కోల్పూర్ రమేష్ గారు. వాసవి సేవా కేంద్రం పూర్వపు ప్రధాన కార్యదర్శి శ్రీ నాచం ప్రభాకర్ గారు. తదితరులు పాల్గొన్నారు. శ్రీ గౌరిశెట్టి చంద్రయ్య గారు ప్రస్తుతం వాసవి సేవా కేంద్రం అధ్యక్షుడిగా పేద ప్రజలకు బియ్యం పంపిణీ,స్కాలర్షిప్లు, 400 మందికి 1200 రూపాయలు చొప్పున పెన్షన్లు కూడా మంజూరు చేశారు. ఆయన అందజేస్తున్నారు. చంద్రయ్య గారు గత 40 సంవత్సరాలుగా సాహిత్య, సాంస్కృతిక, సమాజ, ఆధ్యాత్మిక రంగంలో ఎంతో కృషి చేస్తున్నారు. ఆయన వాసవీ కాలనీలోని అష్టలక్ష్మి గుడి అధ్యక్షుడిగా వాసవి హాస్పిటల్ అధ్యక్షుడిగా కొనసాగి ఎంతో సేవలు అందించారు. డాక్టర్ నీలా శ్రీధర్ సందర్భంగా తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి




**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి గౌరవ అధ్యక్షులు పాశం యాదగిరి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ మల్లు రవిలను కలిసి చర్చించారు. వీరు సానుకూలంగా స్పందించివెంటనే సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మా డిమాండ్స్ 1, తెలంగాణ ఉద్యమకారులకు ఐడెంటి కార్డులు ఇవ్వాలి. 2, 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలి, 3. తెలంగాణ ఉద్యమకారులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి, 4. తెలంగాణ ఉద్యమకారులకు 25 వేల పెన్షన్ ఇవ్వాలి. 5.తెలంగాణ అమర వీరుల భవనం 20 ఎకరాల్లో ఏర్పాటు చేయాలి,అమర వీరులకు గుర్తులుగా వారి ఫోటోలు అందులో ఉంచాలి అని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అమరవీరుల ఆశయాల సాధన సమితి గౌరవ అధ్యక్షులు పాశం యాదగిరి , రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీను , వేముగంటి సురేష్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఓరీ కుప్పల.కాళహస్తి , రాష్ట్ర కోశాధికారి మల్లోజుల శ్రీనివాస చారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వలస పోవడానికి నేను అవకాశవాదిని కాదు



**విశ్వంభర, కరీంనగర్ :** వలస పోవడానికి తాను అవకాశవాదిని కాదని, రేవంత్‌రెడ్డిని అంతకంటే కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టంచేశారు. బండి సంజయ్ ఏదో ఒక రాష్ట్రానికి వలసపోక తప్పదంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారని చెబుతూ ఆయన సోమవారం కరీంనగర్‌లో ప్రకటన విడుదల చేశారు. ‘‘నా తుది శ్వాస వరకు భాజపాలోనే ఉంటా. నా శవంపై కప్పేది కాషాయ జెండానే. అది చూడటానికైనా మీరు నిండు నూరేళ్లు బతికి ఉండాలని కోరుకుంటున్నా. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులతో జరిగే నష్టమేంటో చెప్పలేక రాజకీయం చేయాలనుకుంటున్నారా? డీలిమిటేషన్‌లో భాగంగా ప్రతి రాష్ట్రానికి 50% సీట్లు పెరిగితే దక్షిణాదికి జరిగే నష్టమేంటి? డబ్బు సమకూర్చే వాళ్లకే ప్రాధాన్యమివ్వాలని చెబుతారా? మీ లెక్క ప్రకారం ముంబయి, దిల్లీకి మాత్రమే అత్యధిక సీట్లు ఉండాలా? వెనుకబడ్డ ఆదిలాబాద్, పాలమూరు జిల్లాలకు సీట్లు పెంచాల్సిన అవసరం లేదా? మీ హైబ్రిడ్ మోడల్ అంటే మీలాగా, కాంగ్రెస్ పార్టీలాగా దోచుకునే వాళ్లకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలా? నా రక్తంలోనే జాతీయవాదమనే డీఎన్ఏ ఉంది. చావైనా, బతుకైనా కరీంనగరమే’’అని పేర్కొన్నారు.




కొత్తపేటలోని విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ మొదటి వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఎంఎల్సీ బొగ్గారపు దయానంద్, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షలు అమరవాది లక్ష్మీనారాయణ హాజరై కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ కాచం సుష్మ పాల్గొన్నారు.

# వర్షకాలంలోపు సింగూరు డ్యామ్ పనులను పూర్తిచేయాలి

- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిబంధనల మేరకు నిర్మాణ పనులను చేపట్టాలి
- డ్యాం సేఫ్టీ పనులతో పాటు టూరిజం అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించాలి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ పాఠశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి
- ఈ భవన నిర్మాణ పనులను వచ్చే విద్యా సంవత్సరం లోగా పూర్తి చేయాలి



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** సింగూరు ప్రాజెక్టు సేఫ్టీ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం రాత్రి పుల్కల్ మండలం సింగూరు ప్రాజెక్టు వద్ద జరుగుతున్న డ్యామ్ సెఫ్టీ పనులను పరిశీలించారు. రానున్న వర్షకాలం సీజన్‌లోపు మరమ్మత్తు పనులను పూర్తి చేయాలన్నారు. పనుల్లో జరుగుతున్న జాప్యంపై అధికారులను ప్రశ్నించగా, ప్రాజెక్టులో 7 టీఎంసీల నీరు నిల్వ ఉన్నందున జాప్యం జరుగుతుందని, నీళ్లు తగ్గిన కొద్దీ పనుల్లో వేగం పెంచుతామన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిబంధనల మేరకు నిర్మాణ పనులను చేపట్టాలని మంత్రి సూచించారు. సింగూర్ ప్రాజెక్టు సిలారపు రాజనర్సింహ కాలువ (ప్రధాన కాలువ) లైనింగ్ పనులను పరిశీలించారు. సింగూర్ డ్యాం సేఫ్టీ పనులతో పాటు టూరిజం అభివృద్ధిపై ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టులో ఉన్న ఐలాండ్ అభివృద్ధిపై టూరిజం అధికారులతో చర్చించారు. సింగూరు ప్రాజెక్టు డ్యాం బ్యూటిఫికేషన్ పై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఐలాండ్ అభివృద్ధి బోటింగ్, పార్కులు, గార్డెన్ బ్యూటిఫికేషన్, కాటేజిల నిర్మాణం, రెస్టారెంట్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాట్లపై ఇరిగేషన్, టూరిజం అధికారులతో జాయింట్ మీటింగ్ నిర్వహించి చర్చించారు. పెద్దారెడ్డి పేట లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై మంత్రి సమీక్షించారు. అందోల్ పెద్ద చెరువు ట్యాంక్ బండ్ బ్యూటిఫికేషన్ తో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయడం పై అధికారులతో చర్చించారు. ప్రాజెక్టు రివిట్‌మెంట్ కాల్వ సిమెంట్ లైనింగ్ పనుల కాంట్రాక్టర్లకు సమస్యలు ఏమైనా ఉన్నాయా మంత్రి ప్రశ్నించారు. తమకు కేటాయించిన ఇసుక క్వారీలలో ఇసుక తక్కువగా ఉందని కాంట్రాక్టర్లు తెలుపగా, కాంట్రాక్టర్లకు ఇసుక సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని డీఆర్వో పాండును ఆదేశించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల, స్పోర్ట్స్ ఫెసిలిటీస్ కల్పన కు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీరింగ్ అధికారిని రాజమ్మ, డిఈఈ జై భీమ్, డిప్యూటీఈ ఈ నాగరాజు, టీ ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి డీఈ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఈఈ రాజు, ఏఈ మల్లప్ప, మార్క్ ఫేడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డితో పాటు ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వచ్చే విద్యా సంవత్సరంలోగా నిర్మాణం పూర్తి చేయాలి..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ పాఠశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. పుల్కల్ మండలం బస్వాపూర్‌లోని 31 ఎకరాల్లో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణ పనులను వచ్చే విద్యా సంవత్సరం లోగా పూర్తి చేసే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

- ఏప్రిల్ 15 నుంచి 30 వరకు దరఖాస్తుల స్వీకరణ
- జూన్ 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహణ
- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డా.ఈ.నవీన్ నికోలస్ వెల్లడి




విశ్వంభర, హైదరాబాద్: తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్షకు నోటిఫికేషన్ విడుదలైంది. ఏప్రిల్ 15 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డా.ఈ.నవీన్ నికోలస్ వెల్లడించారు. ఏడాదికి రెండు సార్లు (జూన్, డిసెంబర్) టెట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాదిలో ఇది తొలి విడత నోటిఫికేషన్ కానుంది. టెట్ నిర్వహణకు సంబంధించి ఇటీవలే పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపగా.. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అనుమతించడంతో తాజాగా నోటిఫికేషన్ విడుదల చేశారు.

**ముఖ్య తేదీలు:**

ఏప్రిల్ 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ
జూన్ 9 నుంచి టెట్ హాల్ టికెట్ల డౌన్‌లోడ్
జూన్ 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహణ
జులై 28 నుంచి 31 మధ్య ఫలితాలు

తాజా నోటిఫికేషన్ ప్రకారం.. టెట్ ఆన్‌లైన్ పరీక్షలు జూన్ 15 నుంచి 30వ తేదీ మధ్య ఉదయం 9 నుంచి 11.30 వరకు; అలాగే, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు జరుగుతాయి. ఏప్రిల్ 15 నుంచి జులై 31 వరకు అన్ని పని దినాల్లో హెల్ప్ డెస్క్ సర్వీసులు అందిస్తుందని అధికారులు తెలిపారు. టెట్ పరీక్షకు దరఖాస్తు రుసుం జనరల్, బీసీ అభ్యర్థులకు ఒక్కో పేపర్ (పేపర్ 1, పేపర్ 2)కి రూ.750 కాగా.. రెండు పేపర్లూ రాయాలనుకుంటే రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. అలాగే, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులైతే ఒక్కో పేపర్‌కు రూ.700, రెండు పేపర్లకు అయితే రూ.950 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన అమరవాది లక్ష్మి నారాయణని సన్మానిస్తున్న మల్లికార్జున సత్రం ,శ్రీశైలం డైరెక్టర్లు

## సంగారెడ్డి లో బీసీ గర్ల్స్ హాస్టల్ భవనాన్ని పరిశీలించిన జగ్గారెడ్డి



**విశ్వంభర, సంగారెడ్డి :** సంగారెడ్డి పట్టణంలోని వెలుగు ఆఫీస్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న బీసీ గర్ల్స్ హాస్టల్ భవనాన్ని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సోమవారం పరిశీలించారు. భవన నిర్మాణ పనులను దగ్గరుండి చూసిన ఆయన, గదుల నిర్మాణం మరియు భవన డిజైన్‌పై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినులకు అన్ని విధాలా సౌకర్యంగా ఉండేలా ఈ భవన డిజైన్ ఉందని జగ్గారెడ్డి కొనియాడారు. నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో నిర్మించబోయే మిగతా హాస్టల్ భవనాలను కూడా ఇదే మోడల్/డిజైన్‌తో నిర్మించాలని ఆయన అధికారులకు సూచించారు.నిర్మాణంలో ఉన్న ఈ హాస్టల్‌కు సంబంధించి ఇంకా కొన్ని నిధులు విడుదల కావాల్సి ఉందని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో మరియు రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి వెంటనే నిధులు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.హాస్టల్ గదులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులతో భవనాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మూసీ వంతెనలకు సామర్థ్య పరీక్షలు



**విశ్వంభర, హైదరాబాద్ :** మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రస్తుతం ఈ నదిపై ఉన్న 15 వంతెనల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు రంగం సిద్ధమైంది. జేఎన్‌టీయూ హైదరాబాద్ ప్రొఫెసర్ అనిత షీలా, హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న ఏరో ఫోర్జ్ ల్యాబ్ అంకుర సంస్థలు డ్రోన్ల ద్వారా వంతెనల సామర్థ్య పరీక్షలను నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వనున్నారు. డ్రోన్ సాంకేతికపై పరిశోధనలు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ అనిత షీలా వంతెనల సామర్థ్య పరీక్షలకు డ్రోన్లను వినియోగిస్తే.. మరింత కాలం పరిరక్షించవచ్చని చెబుతున్నారు. పుణెలోని మూలా ముథా నది వంతెన సామర్థ్య పరీక్షలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ సంస్థ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి ఆమె నివేదిక అందజేశారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులోనూ 15 వంతెనలకు ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తామంటూ ప్రతిపాదించగా.. ఆ డిపార్ట్‌మెంట్ అధికారులు రూ.1.70 కోట్లు మంజూరు చేశారు. అమెరికా, ఐరోపా దేశాల్లో డ్రోన్లతో వంతెనల సామర్థ్యాన్ని గంటల వ్యవధిలో చిత్రీకరించి సివిల్, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ నిపుణులకు నివేదించి లోపాలను గుర్తిస్తున్నారని ప్రొఫెసర్ అనిత షీలా తెలుసుకున్నారు. వీటి ఆధారంగా చర్యలు చేపడితే నలభై,యాభై సంవత్సరాల వరకూ వంతెనలు నిక్షేపంగా ఉంటాయని ఆ నివేదికల్లో ఉన్నాయి. ఈ క్రమంలోనే ఆమె పుణెలో వంతెన సామర్థ్యాన్ని పరీక్షించారు. సివిల్ ఇంజినీర్ల బృందం నిర్వహించే సర్వే, కాంక్రీట్ పరీక్షలు, వాటి ఫలితాలకు 15 రోజులు సమయం తీసుకుంటే.. షీలా బృందం రెండురోజుల్లో పూర్తిస్థాయి నివేదిక రూపొందించింది. డ్రోన్ల ద్వారా వంతెనల సామర్థ్యాన్ని పరీక్షించడమంటే మన శరీరాన్ని ఎక్స్‌రే తీయడం లాంటిదే. వంతెనలో ఏ భాగాన్ని తాకకుండా అత్యాధునిక సాంకేతిక సమాచార పరిజ్ఞానంతో డ్రోన్లు ఆపాదమస్తకం చిత్రీకరిస్తాయి. చిత్రాలు, దృశ్యాలతో పాటు వంతెన అంతర్భాగంలో లోపాలను మిషన్ లెర్నింగ్ ద్వారా విశ్లేషించి ప్రాథమిక నివేదిక అందిస్తాయి. మిషన్ లెర్నింగ్, కృత్రిమమేధ సహకారంతో ఒక్కో అంశంపై పూర్తి వివరాలు తెలుస్తాయి. వీటి ఆధారంగా సివిల్, స్ట్రక్చరల్ ఇంజినీర్లు లోపాల సవరణకు సంబంధించి నివేదికను రూపొందిస్తారు. దీని ఆధారంగా పరిరక్షణ చర్యలు చేపట్టవచ్చు. మూసీ వంతెనల సామర్థ్య పరీక్షలు నిర్వహించేందుకు ఒక్కో వంతెనకు రెండు, మూడు గంటల సమయం చాలని ప్రాజెక్ట్ బృందం సభ్యులు డాక్టర్ ఆదర్శ్ తెలిపారు.

## నిరుపేదలకు డబల్ బెడ్రూమ్స్ ఇవ్వకపోతే పోరాటాలు తప్పవు

**- టిఎఫ్టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్**

**విశ్వంభర, నేషనల్ బ్యూరో :** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 900 మందికి 60 & 75 చదరపు గజాల ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఇంటి స్థలాలను టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజలను నమ్మించి మోసం చేసి అప్పటి కలెక్టర్ రోనాల్ రోజ్,ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ డబల్ బెడ్ రూమ్స్ ఇస్తామని ఇచ్చిన పట్టాలను వెనక్కి తీసుకున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా పేదలకు మోసం చేశారు. అర్హులు కాని వారికి, లక్షాధికారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, మహబూబ్నగర్ నియోజకవర్గంలో సంబంధం లేని ఇతర ప్రాంతాల వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అక్రమంగా మంజూరు చేశారు. వాస్తవంగా అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా ఇన్ని సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ నిరుపేదలను క్షోభ కు గురి చేస్తున్నారు. కొంతమంది పట్టాలు ఉన్నవారు ఇచ్చిన స్థలాలలో పునాదులు నిర్మించగా వాటిని నిర్ధాక్షణంగా తొలగించారు. గత ప్రభుత్వం దౌర్జన్యాలను అవినీతిని భరించలేక ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించుకున్నారు. తమ గూడు వింటారని ఆశతో సంవత్సరం నుండి కలెక్టర్ గారిని ఎమ్మెల్యే గారిని నిరుపేదలు కలుస్తూనే ఉన్నారు. ఈ విషయంపైనే ఈరోజు 13 04 2026 తేదీన ప్రజావాణి సందర్భంగా మరొకసారి కలెక్టర్ గారిని కలవడానికి వెళ్లగా అక్కడ డిప్యూటీ కలెక్టర్ ఫిర్యాదులు పరిశీలించి దీనికి సంబంధించిన ఫైలు కనబడటం లేదని త్వరలోనే పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. ఒక జాయింట్ కలెక్టర్ ఫైలు కనబడటం లేదని చెప్పడం ఎంతవరకు సమంజసం అని నిరుపేద ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అవినీతికి పాల్పడ్డ అధికారులను రక్షించడం కొరకే ఫైల్ కనబడడం లేదని పుకారులేపినట్టు బాధితులు భావిస్తున్నారు. డబల్ బెడ్ రూమ్స్ విషయంలో ప్రజలకు ఇచ్చిన 60 గజాల స్థలం విషయంలో చాలా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కిందిస్థాయి నుండి చాలామంది ఇందులో అవినీతికి పాల్పడ్డారు అనే విషయం అందరికీ తెలిసిందే. ఫైల్ కనపడకపోతే పోలీసులకు ఫిర్యాదు చేసి కనిపించకుండా చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. సంవత్సరం నుండి డబల్ బెడ్రూమ్స్ కొరకు తిరుగుతున్న నిరుపేద ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి. అనర్హులకు డబల్ బెడ్ రూమ్స్ ఇచ్చి నిరుపేద ప్రజలకు అన్యాయం చేయడం తగదు అని తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య (టి ఎఫ్ టి యు )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.ఖలీల్ పత్రికా ముఖంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే పోరాటం తప్పదని పట్టాలు తీసుకున్నా 900 మంది నిరుపేదలు రోడ్డు మీదకు వస్తే దానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్ ఇద్దరు బాధ్యత వహించాల్సి వస్తుందని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కోకన్వీనర్ శ్రీదేవి, టి ఎఫ్ టి యు జిల్లా నాయకులు జలాల్ పాషా, జి. గట్టన్న, డబల్ బెడ్ రూమ్ బాధితులు మాధవి, విజయలక్ష్మి, దివ్య, గీత, లలిత, అనీఫా బేగం, లాల్ బి, మొహమ్మద్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

**విశ్వంభర, సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా లో నూతనంగా ఏర్పడిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో గురించి ఆరా తీశారు. టీయూడబ్ల్యూజేఐజేయు సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి , ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్ లు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో చాలా సంవత్సరాలుగా అర్హులైన వారు జర్నలిస్టులుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో , మండలాల్లో అర్హులు చాలామంది ఉన్నారని చెప్పారు.వీరందరికీ కూడా సకాలంలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేస్తే బాగుంటుందని వివరించారు. జిల్లాలో ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాలో, ఉర్దూ , ఇంగ్లీష్ పత్రికలలో అనేకమంది నిత్యం వార్తలు రాస్తున్నారని చెప్పారు. ఇటీవల కాలంలో స్థానికంగా కూడా కొత్త పత్రికలను ఏర్పాటు చేశారని చెప్పారు. కేబుల్ టీవీలలో కూడా అనేక వార్తలు ప్రసారం అవుతున్నాయని అన్నారు. వీడియో గ్రాఫర్లు ఫోటోగ్రాఫర్లుగా చాలామంది వృత్తికి అంకితమై పని చేస్తున్నారని వివరించారు. జర్నలిజమే ప్రధాన వృత్తిగా స్వీకరించి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్టులంతా దరఖాస్తులు చేసుకుంటున్నారని అన్నారు. వారందరికీ కూడా ప్రభుత్వం తరఫున లభించే గుర్తింపు కార్డుగా అక్రిడిటేషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఎంతమంది దరఖాస్తు చేశారు ?ఇంకా ఎంత మంది దరఖాస్తు చేసే అవకాశం ఉన్నది ?అని అడిగారు. జర్నలిజం కోసం అంకితమై పనిచేస్తున్న వారి పేర్లను ప్రతిపాదిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ఆమె సూచించారు. సంగారెడ్డి జిల్లా యూనియన్ తరపున తనను ప్రతిపాదించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్ లకు బండారు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల కోసం సంక్షేమం కోసం తమ సంఘం నిరంతరం పాటుపడుతుందని ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. డిపిఆర్ఓ విజయలక్ష్మి తో పాటు సభ్యులుగా నియమితులైన యోగానంద రెడ్డి, శ్రీధర్, వై ప్రభాకర్, జి ప్రభాకర్, ఆరిఫ్, అక్రముద్దీన్,మురారి, సిద్ధిక్ అహ్మద్ పాల్గొన్నారు.

## బీజేపీకి తమిళనాడులో స్థానం ఇవ్వొద్దు

**విశ్వంభర, హైదరాబాద్ :** తమిళనాడు లౌకిక స్వరూపంపై దాడి చేయడానికి భాజపా ఏఐఏడీఎంకే కూటమిలోని పార్టీలు పోటీపడుతున్నాయని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. సోమవారం తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో భాగంగా కోయంబత్తూరు సమీపంలోని సింగనల్లూరు నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... ‘తమిళనాడులో చొచ్చుకు వచ్చేందుకు భాజపా చేస్తున్న ప్రయత్నాలు తిప్పికొట్టాలి. ఆ పార్టీ సాధించే ఏ చిన్న విజయమైనా రాష్ట్ర ప్రగతిశీల స్ఫూర్తిని దెబ్బతీస్తుంది. సింగనల్లూరు అభ్యర్థి సూర్యప్రకాశ్ విజయానికి కాంగ్రెస్, డీఎంకే కార్యకర్తలు కలిసి పనిచేస్తున్నారు. అధికారం చేపట్టిన మొదటి 300 రోజుల్లోనే 3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల కల్పన, రాష్ట్రంలోని ప్రతి మహిళలకు నెలకు రూ.2 వేలు ప్రత్యక్ష ఆర్థిక సాయం తదితర సంక్షేమ కార్యక్రమాలను అందించనున్న కాంగ్రెస్ కూటమిని బలపర్చాలి. శాంతిభద్రతలను, మహిళా సాధికారతను బలోపేతం చేసేందుకు మా కూటమి పది వేల మంది మహిళలను నియమించుకుంటుంది’’ అని పేర్కొన్నారు.